క్లుప్తంగా

అంబలి పంపిణీ



అంబలి అందజేస్తున్న లయన్స్ క్లబ్ గవర్నర్

నల్లగొండ టౌన్ : వేసవిని దృష్టిలో ఉంచుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ఉచితంగా అంబలి పంపిణీ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మోహన్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రయాణికులకు అంబలిని ఉచితంగా అందజేస్తున్నామన్నారు, వేసవి కాలం వెళ్లేవరకు అంబలి పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం రాంమోహన్ రావు, జిల్లా దశరథ, సంజీవరెడ్డి, మిర్యాల యాదగిరి, లింగయ్య, రామలింగం, డాక్టర్ అన్నారి, నిమ్మల పిచ్చయ్య, కిషన్, యాదగిరి, అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

నకిరేకల్ : మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను బుధవారం మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు. కాలంవారి కుంటలో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం, శివాజీనగర్‌లో నిర్మిస్తున్న వైకుంఠధామం, సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తి, నాయకులు మాద నగేష్, కందాల భిక్షంరెడ్డి, పల్లె విజయ్, బానోతు వెంకన్న, దైద పరమేషం, నోముల కేశవరాజు తదితరులు ఉన్నారు.

ఉపాధి పనుల తనిఖీ

చండూరు : ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ అన్నారు. బుధవారం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో ఉపాధి పనులను ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఉపాధి పనుల కోసం గ్రామ పంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్లకు దరఖాస్తులు ఇవ్వాలన్నారు. ఆయన వెంట ఏపీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



చిట్యాల : నగదు అందజేస్తున్న స్నేహితులు

చిట్యాల : మండలంలోని వెలిమినేడు జెడ్పీహెచ్‌ఎస్‌లో 2005–06 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన కూరాకుల సురేష్ భార్య మమత ఇటీవల అనారోగ్యానికి గురైంది. మమత వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న సురేష్ స్నేహితులు.. రూ.40 వేలు సేకరించి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బైకాని నాగరాజు, గోలి మహేష్, మేడి రాజు, కిరణ్, లింగస్వామి, పాండు, అనిత, సరస్వతి, నగేష్, సత్తయ్య, విజయ్ పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండలం వెల్మకన్నె గ్రామ పంచాయతీ సిబ్బంది రాములు సతీమణి కలమ్మ (45) ఇటీవల మృతి చెందింది. ఆమె కుటుంబానికి సీపీఎం గ్రామ కమిటీ తరుపున రూ.11 వేల నగదును ఆ గ్రామ ఎంపీటీసీ చాపల మారయ్య బుధవారం అందజేశారు. కార్యక్రమంలో యాదగిరి, ఎస్కే రిజ్వానా, రాములు, కృష్ణ, బుచ్చయ్య తదితరులు ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం

చండూరు : నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణికులను, విద్యార్థులను ఆటోలో తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం చండూరు మండలం బంగారిగడ్డ గ్రామ సెంటర్‌లో సీఐ ఆధ్వర్యంలో పోలీసులు ఆటోలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో విద్యార్థులను ఆటోలో తరలిస్తున్న ఆటో యాజమానికి, విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

మునుగోడు : యాభై ఏళ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ. 5వేల పెన్షన్ అందించాలని సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈద యాదయ్య, బెల్లం శివయ్య, భీమనపల్లి స్వామి, యసరాని వెంకన్న, దోమ్మాటి గిరి, మాలాద్రి, ఏర్పుల నర్సింహ, రమణయ్య, చిన్న నర్సింహ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థికి ఆర్మీలో ఉద్యోగం

శాలిగౌరారం : మండలంలోని మనిమద్దె గ్రామానికి చెందిన గొల్ల అజయ్ ఆర్మీలో ఉద్యోగం సాధించాడు. మండలంలోని వల్లాల మోడల్‌స్కూల్‌లో 2016–17లో విద్యనభ్యసించిన అజయ్ స్కూల్‌లో ఎన్‌సీసీలో చేరాడు. ఎన్‌సీసీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అజయ్.. ఆర్మీలో మద్రాస్ రెజిమెంట్‌లో ఉద్యోగాన్ని సాధించినట్లు పాఠశాల ఎన్‌సీసీ అధికారి శీలం భద్రయ్య బుధవారం విలేకరులకు తెలిపారు.

బస్టాండ్‌లో వసతులు కరువు

- ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారం
- నిరుపయోగంగా మరుగుదొడ్లు
- ప్రయాణికులకు తాగునీటి తంటాలు

మర్రిగూడ : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో అనేక సమస్యలు తిష్టవేశాయి. దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మర్రిగూడ ఆర్టీసీ బస్టాండ్‌ను 2000 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. మండల కేంద్రానికి చెందిన అర్థం రాజయ్య, ఆయన కుమార్తె బూరుగు సుక్కబాయి పేర్ల మీద వారి వారసులు బూరుగు మల్లికార్జున్, శ్రీనివాస్, కిశోర్‌లు మూడెకరాల భూమిని బస్టాండ్ నిర్మాణానికి దానం చేశారు.

ప్రయాణికులు, దుకాణదారుల అవస్థలు

మర్రిగూడ బస్టాండ్‌లో కనీస మౌలిక వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, నిరుపయోగంగా మారాయి. తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ట్యాంకు కూడా ఉత్సవ విగ్రహంలా ఉండిపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న మరుగుదొడ్లకు తాళాలు వేయడంతో ప్రయాణికులు మలమూత్ర విసర్జనకు ఆరుబయటికే వెళ్లాల్సి వస్తోంది. బస్టాండ్ ఆవరణలో 15కు పైగా షాపులు ఉన్నాయి. ప్రతినెలా ఒక్కో దుకాణదారు రూ.1500కు పైగా అద్దె చెల్లిస్తున్నారు. ఈ షాపుల నిర్వహణ అధికంగా మహిళలే కొనసాగిస్తుంటారు. మండల కేంద్రం నుంచి మాల్, హైదరాబాద్, చండూరు, నల్లగొండ ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్తుంటారు. మౌలిక వసతులు లేకపోవడంలో ప్రయాణికులు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



మర్రిగూడ బస్టాండ్

అసౌకర్యాలకు నిలయం..

మర్రిగూడ బస్టాండ్‌లో మరుగుదొడ్లు, మూత్రశాలలు, తాగునీటి ట్యాంకులను లక్షలు వెచ్చించి నిర్మించారు. నీటి వసతి లేకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. బస్టాండ్ ముందు ఆవరణ తప్ప మిగతా ప్రాంతమంతా చెత్తాచెదారంతో నిండి ఉంటుంది. కనీసం బస్టాండ్‌లో విద్యుత్ దీపాల సౌకర్యం లేకపోవడంతో రాత్రి వేళల్లో మద్యం ప్రియులకు అడ్డాగా మారింది. బస్టాండ్ ఆవరణలోని షాపుల నిర్వాహకుల నుంచి వసూలు చేసే అద్దెలో కొంతమేరకైనా వెచ్చిస్తే మౌలిక వసతులు మెరుగుపడతాయని స్థానికులు పేర్కొంటున్నారు. అదేవిధంగా స్వీపర్‌ను ఏర్పాటుచేసి బస్టాండ్‌ను నిత్యం పరిశుభ్రంగా ఉంచే విధంగా చొరవ చూపాలని ప్రయాణికులు, మండల ప్రజలు ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరుతున్నారు.



నిరుపయోగంగా మరుగుదొడ్లు

వసతులు కల్పించాలి



పేరుకు బస్టాండ్ ఉంది కానీ మౌలిక వసతులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటిని ఏర్పాటు చేయడంతోపాటు మరుగుదొడ్లను వాడుకలోకి తీసుకురావాలి. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించాలి.

–కొడిచెర్ల శ్రీరామ్, మర్రిగూడ

7 నెలల క్రితం తొలగించారు



బస్టాండ్ ఏర్పాటు చేసినప్పటి నుంచి అటెండర్‌గా పనిచేశా. 5 నెలల జీతం వచ్చేది ఉంది. 7 నెలల క్రితమే నన్ను తొలగించారు. పనిచేసిన జీతమన్నా ఇస్తే బాగుండు. పూట గడవడం కష్టంగా ఉంది. బస్టాండ్‌ను నమ్ముకునే ఇన్నేళ్లు పనిచేశా.

–పగడాల చంద్రమ్మ, మర్రిగూడ

మా దృష్టికి రాలేదు



బస్టాండ్‌లో మౌలిక వసతులు కొరవడిన విషయం మా దృష్టికి రాలేదు. గ్రామపంచాయతీ నిధులను వెచ్చించి మౌలిక వసతులు కల్పించే విధంగా సంబంధిత కార్యదర్శికి సూచిస్తాం. బస్టాండ్‌లో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా.

–జి.వెంకటేశ్వర్‌రావు, ఎంపీడీఓ

కేసీఆర్ పాలన కోరుకుంటున్న దేశం

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్ : యావత్ దేశమంతా కేసీఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, రూ.20 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా గ్రామంలో స్థానిక సర్పంచ్ ప్రగడపు నవీన్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ప్రజలు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. బీపీ షుగర్ వ్యాధిగ్రస్తులకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఇద్దరికి మంజూరైన రూ.90 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో ప్రజల ఆశీస్సులతో మళ్లీ ఎమ్మెల్యే అవుతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మహిందర్‌రెడ్డి, ఎంపీడీఓ అండాలు, తక్కళ్లపల్లి ప్రభాకర్ రావు, కిషన్‌రావు, కొప్పుల వెంకన్న, గాదిరి కిరణ్, బొల్లేద్దు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మంగళపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

బీఆర్‌ఎస్‌లో చేరిక

నకిరేకల్ మండలం మండలాపురం గ్రామానికి చెందిన 50 యువకులు నకిరేకల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో ఉప సర్పంచ్ తీగల నవీన్, వెంకటేష్, దిలీప్, కిశోర్, శోభన్, జనార్దన్, జానయ్య నాగరాజు, చిరంజీవి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ఈ శ్రమ్ కార్డులతో కార్మికులకు ప్రయోజనం



మాట్లాడుతున్న అసిస్టెంట్ లేబర్ అధికారి రాజు

చండూరు : అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు ఈ శ్రమ్ కార్డులతో ఎంతో ప్రయోజనం చేకూరనుందని జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మాద రాజు అన్నారు. బుధవారం చండూరు మార్కెట్ యార్డులో అసంఘటితరంగా కార్మికులకు ఈ శ్రమ్ కార్డులపై అవగాహన కల్పించారు. అనంతరం పలువురికి కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈశ్రమ్ కార్డు కలిగిన కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు రూ.2 లక్షల బీమాను ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. శాశ్వత అంగవైకల్యం చెందితే రూ.లక్ష వస్తాయన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ సహకారంతో ప్రభుత్వం ఉచితంగా సమకూరుస్తున్న కార్డులను కార్మికులు పొందాలన్నారు. పీఎఫ్, ఈఎస్‌ఐ వర్తించని అసంఘటిత రంగ కార్మికులందరూ ఈ శ్రమ్ కార్డు తీసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. కార్యక్రమానికి దోటి వెంకన్న అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, మండల కార్యదర్శి జెల్లా శ్రీను, శ్రీనివాస్, సీఎస్ నిర్వాహకులు ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి కల్యాణోత్సవం



చిట్యాల : కల్యాణోత్సవంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ తిరుమలనాథ స్వామి కల్యాణోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. అందంగా ముస్తాబు చేసిన కల్యాణ మండపంలో శ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి ఉత్సవ విగ్రహాలకు వేదమంత్రాల మధ్య కల్యాణం నిర్వహించారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకాపర్తి, ఆరెగూడెం గ్రామాల సర్పంచ్‌లు మర్రి జలంధర్‌రెడ్డి, అర్రూరి లాలమ్మ స్వామి, ఎంపీటీసీ ముద్దసాని సీతారమణారెడ్డి, ఉప సర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, ఆలయ చైర్మన్ బాలగోని రాజుగౌడ్, డైరెక్టర్లు ఆవుల జానయ్య యాదవ్, ఏదుళ్ల రాంరెడ్డి, అర్రూరి శ్రీనివాస్, నాయకులు ఆవుల అయిలయ్య, కొలను వెంకటేశం, రుద్రారపు భిక్షం, మర్రి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



మునుగోడు : వేణుగోపాల స్వామి కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

వేణుగోపాలస్వామి కల్యాణం

మునుగోడు : మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఉత్సవాల్లో భాగంగా బుధవారం వేణుగోపాలస్వామి–రుక్మిణి–సత్యభామల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయం ఎదురుగా ఉన్న కల్యాణ మండపంలోకి దేవతల విగ్రహాలను పల్లకీపై తీసుకొచ్చి వేద పండితుల మంత్రోచ్చరణ మధ్య కల్యాణం నిర్వహించారు. పలువురు భక్తులు దేవతలకు తలంబ్రాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులతోపాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కల్యాణం తిలకించారు. దీంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఈ వేడుకల్లో గ్రామ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

శాలిగౌరారం : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలంలోని రామాంజాపురంలో బుధవారం జరిగింది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. రామాంజాపురం గ్రామానికి చెందిన చిలుకూరి వెంకన్న తన పశువుల కోసం నిల్వ చేసుకున్న 200 కట్టల గడ్డివాముకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు అంటుకుని పూర్తిగా కాలిపోయింది. రూ. 15 వేల నష్టం జరిగినట్లు బాధితుడు తెలిపారు.

బియ్యం అందజేత

శాలిగౌరారం : మండలంలోని ఉప్పలంచ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కత్తుల మల్లయ్య కుటుంబానికి బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం క్వింటా బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల నాయకులు అంబేద్కర్, రమేశ్, ప్రవీణ్, సందీప్, హరిబాబు, హరీశ్, అజయ్, సైదులు, నవీన్, ఉమేశ్‌చంద్ర, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం

నార్కట్‌పల్లి : ఆర్టీసీ బస్టాండ్‌లలో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా సంస్థ ప్రత్యేక మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని నార్కట్‌పల్లి డిపో మేనేజర్ ఎం వెంకటమ్మ తెలిపారు. బుధవారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నార్కట్‌పల్లి డిపో పరిధిలోని నార్కట్‌పల్లి, చిట్యాల, చౌటుప్పల్ బస్టాండ్‌లలో వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని ఫ్యాన్లు, నీటి సౌకర్యం, ఉచితంగా మరుగుదొడ్లను వినియోగించుకునే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి బస్టాండ్‌లో విచారణ కేంద్రాలు ఏర్పాటు చేసి బస్సుల సమాచారం తెలియజేసేందుకు ప్రత్యేక ఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్‌లలో వస్తువులను ఎమ్మార్పీ రేట్లుకు విక్రయించాలని, నాణ్యత లేని వాటిని విక్రయిస్తే ఫిర్యాదు చేయాలన్నారు. నార్కట్‌పల్లిలో 8309158944, చిట్యాల 8328223930, చౌటుప్పల్ 9492559475 సెల్ నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు గానీ సమాచారం గానీ తెలుసుకోవాలన్నారు. నార్కట్‌పల్లి పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నందున చిట్యాల వైపు నుంచి నార్కట్‌పల్లి బస్టాండ్‌కు వచ్చే ప్రతి బస్సు 10 రోజుల వరకు నార్కట్‌పల్లిలోని నల్లగొండ రోడ్డు నుంచి డిపోకు రావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎం యాసిన్‌అలీ, నర్సింహ, కుమార్ ఉన్నారు.



మాట్లాడుతున్న డిపో మేనేజర్ వెంకటమ్మ

గజ్జెల పంపిణీ



గజ్జెలు అందజేస్తున్న దైద రవీందర్

నకిరేకల్ : మున్సిపాలిటీలోని చీమలగడ్డలో 35 మంది కోలాటం బృందం సభ్యులకు రూ.20 వేల విలువ గజ్జెలను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, విజయకుమార్‌రావు, ఎండీ యూసఫ్, జానీ నక్షత్, మహేష్, వంటిపాక సతీష్, గాదె చంద్రయ్య, దాసరి రాంచంద్రయ్య, శంకరయ్య, లక్ష్మయ్య, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

కట్టంగూర్ : మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీపీ జిల్లా ముత్తిలింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని బొల్లేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులు, పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేటు స్థాయి విద్యతో పాటు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ చలపతి, ఉప సర్పంచ్ ఎర్ర వెంకన్న, కార్యదర్శి రవీందర్ ఉన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

కేతేపల్లి : వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి సంతాపం తెలుపుతూ బుధవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ మండల మహిళా కన్వీనర్ చందుపట్ల శృతి మాట్లాడుతూ ప్రీతి మృతికి కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కోశాధికారి కొవ్వూరి రంజిత్, మండల అధ్యక్షుడు ఎడ్ల విజయ్, దిలీప్, మంద శ్యాం, చింత శాంతికుమార్, రాజశేఖర్, శ్రీను, లావణ్య, దీపిక, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సంఘాల పేరుతో బెదిరిస్తే ఫిర్యాదు చేయండి

నల్లగొండ క్రైం : సంఘాల పేరిట బెదిరించి డబ్బులు వసూలు చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని నల్లగొండ టూటౌన్ ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కుల సంఘాల పేరిట డబ్బులు వసూలు చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. బాధితులు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని వెల్లడించారు. సంఘాల పేరిట చట్ట వ్యతిరేక పనులు చేసి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు.

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

చిట్యాల : గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతోపాటు విద్యాభివృద్ధికి దివీస్ పరిశ్రమ యజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని గుండ్రాంపల్లి సర్పంచ్ రత్నం పుష్పనర్సింహ అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీ పాఠశాలల విద్యార్థులకు బుధవారం దివీస్ ల్యాబోరేటరీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు నరసింహరాజు, దివీస్ ల్యాబోరేటరీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

రామగిరి(నల్లగొండ) : విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని వందేమాతరం ఫౌండేషన్, అక్షర వనం వ్యవస్థాపకుడు యడమ మాధవ రెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని డైట్ హైస్కూల్‌లో బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా వికాసం, నైపుణ్య అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. లయన్స్ క్లబ్ నల్లగొండ అధ్యక్షుడు చిలుకూరి రామకృష్ణ, రీజినల్ చైర్మన్ సతీష్‌కుమార్ కోడె, జాయింట్ సెక్రటరీ పున్న చండీకేశ్వర్, కోశాధికారి యర్రమాద అశోక్, సభ్యులు సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు నిర్మల్‌రెడ్డి, ఉపాధ్యాయుడు వీరయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా



ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు అద్దంకి నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సీడీపీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఐసీడీఎస్‌కు నష్టం కలిగించే నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, పెన్షన్, ఈఎస్‌ఐ సౌకర్యం కల్పించాలన్నారు. అంగన్‌వాడీలకు ఐప్యాడ్‌లు అందజేసి పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.విజయలక్ష్మి, ఆర్.మంజుల, బి.రత్న, పి.సరిత, లక్ష్మి, ప్రకృతాంబ, మనిరూప, యాదమ్మ, హేమలత, కృపావతి, కళమ్మ, వినోద, రేణుక, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

నల్లగొండ టౌన్ : ఎస్సీ వర్గీకకరణ కోసం మంద కృష్ణమాదిగ నాయకత్వంలో జరిగిన పోరాటంలో అసువులుబాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని ఎమ్మెస్పీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బకరం శ్రీనివాస్‌మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక మున్సిపల్ పార్కు వద్ద అమరులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల వర్గీకరణ పోరులో సురేందర్‌మాదిగ, దామోదర్‌మాదిగ, మహేష్‌మాదిగ, భారతిమాదిగలతో పాటు ఎందరో ఉద్యమ వీరులను కోల్పోయామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పెరిక శ్రీనివాస్, కొంపెల్లి రమణగౌడ్, బొజ్జ దేవయ్య, దుబ్బ సత్యనారాయణ, మాసారం వెంకన్న కురపాటి కమలమ్మ, బొజ్జ నాగరాజు, తలకొప్పుల రాజు, బీపంగి అర్జున్, నవీన్, సందీప్, వంశీ, నితిన్, కాసర్ల అంజి, సందీప్, ప్రణయ్య, నరేష్, పవన్, శివశంకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

పలువురికి డాక్టరేట్ ప్రదానం



జాకటి నాగమ్మ

నల్లగొండ : జిల్లా కేంద్రంలో అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ శాఖలో టెక్నికల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జాకటి నాగమ్మకు ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. పెట్రోలజీ, జియో కెమిస్ట్రీ, పెట్రోజెనెసిస్ విభాగంలో ఆమె చేసిన పరిశోధనలకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ జి.రత్నాకర్ పర్యవేక్షణలో ఆమె భూగర్భ అంశాలు పెట్రోలజీ జియో కెమిస్ట్రీ, గ్రెనెటిక్ రాక్స్ మాడుగులపల్లి నల్లగొండ జిల్లా అనే అంశంపై పరిశోధనలు చేశారు. నాగమ్మ పరిశోధనలకు సంబంధించిన అంశాలు జాతీయ, అంతర్జాతీయ జనరల్‌లో ప్రచురించబడ్డాయి. నాగమ్మ స్వగ్రామం జిల్లాలోని మాడుగులపల్లి గ్రామం. నాగమ్మకు డాక్టర్ రావడంపై ఆమె తల్లిదండ్రులు జాకటి రోశయ్య–సోమమ్మ, సహచర ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.

కొండాపురం వాసికి..



అవ్వారు వేణుకుమార్

చండూరు : మండలంలోని కొండాపురం వాసి, మాజీ ఎంపీటీసీ అవ్వారు వేణుకుమార్ ఉస్మానియా యూనివర్సిటీ (జాగ్రఫీ) డిపార్ట్‌మెంట్ నుంచి బుధవారం యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ పట్టా తీసుకున్నారు. నల్లగొండ జిల్లాలో భూ వినియోగ మార్పులు, రిమోట్ సెన్సింగ్, జీఐఎస్ పరిశోధనపై ఉస్మానియా యూనివర్సిటీ ఓఎస్డీ/ ప్రొఫెసర్ లక్ష్మయ్య పర్యవేక్షణలో వేణు పరిశోధన చేశారు.

చెరుపెల్లి కవితకు..

చిట్యాల : పట్టణానికి చెందిన చెరుపెల్లి కవితకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం బుధవారం డాక్టరేట్ ప్రకటించింది. ఆచార్య పెద్దారపు చెన్నారెడ్డి పర్యవేక్షణలో ఆమె ×తెలంగాణ సాయుధ పోరాటంలో అరుట్ల దంపతుల పాత్ర– ఒక పరిశీలన₹ అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను తెలుగు విశ్వ విద్యాలయం డాక్టరేట్‌ను ప్రకటించింది. కవిత ప్రస్తుతం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.



కవితను అభినందిస్తున్న ప్రొఫెసర్లు

సమస్యలు పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

నల్లగొండ : విద్యుత్ ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఉద్యమించాలని విద్యుత్ ఉద్యోగుల జిల్లా జేఏసీ చైర్మన్ ఎన్.వెంకటయ్య, కన్వీనర్ ఏ.నాగిరెడ్డి, కో చైర్మన్, సురేశ్ కుమార్ పిలుపునిచ్చారు. విద్యుత్ ఉద్యోగులకు పీఆర్‌సీ, ఈపీఎఫ్, జీపీఎఫ్ ప్రకటించకపోవడాన్ని ఖండిస్తూ టీఎస్‌పీఈ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం భోజన విరామ సమయంలో నల్లగొండ విద్యుత్ సర్కిల్ కార్యాలయం ఎదుట ఉద్యోగులు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టిజన్ సమస్యలు పరిష్కరించాలని, సింగిల్ మాస్టర్ స్కేల్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు బషీర్, సీహెచ్ రాజు, పి.వెంకటేశ్వర్లు, ఫర్వేజ్, ఊట్కూరు గిరి, ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, ఎ.వెంకటేశం, రాంబాబు, సమ్మిరెడ్డి బాలు, దీప్తి, ఉమ, సంధ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను బుధవారం గుత్తా యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గోగికార్ మాధవి, ఎస్‌ఎంసీ చైర్మన్ పోలెపల్లి సత్యనారాయణ, గుండెబోయిన సైదులుయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్.. కారు ఢీ

శాలిగౌరారం : మండలంలోని మాధారంకలాన్ గ్రామపంచాయతీ పరిధి చౌళ్ళగూడెం వద్ద 365వ జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఇసుక ట్రాక్టర్.. కారు వేగంగా వచ్చి ఎదురెదురుగా బలంగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాలు ధ్వంసమయ్యాయి. అదృష్టవశాత్తు రెండు వాహనాల్లో ఉన్న వారికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. వంగమర్తి సమీపంలోని మూసీ నది నుంచి నకిరేకల్ వైపు ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్, నకిరేకల్ వైపు నుంచి అర్వపల్లి వైపు వెళ్లే కారు ఢీకొన్నట్లు ఎస్‌ఐ సతీష్ బుధవారం తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.